# ధర్మసాధని

[బ్రాహ్మసామాజికమ పక్షమున ప్రతిశనివారము ప్రకటింపబడును.]

ధర్మంచర । ధర్మాత్ పరం నాస్తి । ధర్మః సర్వేషాం భూతానాం మధు.

సంపుటము ౮.
సంచిక ౨౮.

కాకినాడ:—శనివారము, ౯, జూలై, ౧౯౨౧. 9 10 10 1921

చందా సం॥ రు 3.
విడిసంచిక అ ౧.

ఓమ్.

“క. సత్యము నీవ నెఱుగుదు
సత్య విలోకనుఁడ వీవ సర్వాత్ముఁడవై
సత్యాపరాధు నను నో
సర్వేశ! యనుగ్రహింపు సర్వాధారా!”

“మ. నిన్ను నీశ్వర! దేవదేవుని నిజమ్ముగఁ గ లేక యో
సన్నుతామల కీర్తి శోభిత! సర్వలోకశరణ్య! నే
నెన్నరాని మహాపరాధము లెన్నొ చేసితి నీయెడన్
నన్ను మన్నన చేసి కావు మనాథనాథ! దయానిధీ!”

---

## మానవుని సహజ ప్రకృతి.

—:౦౦:—

‘నేను టాల్‌మడ్ అను గ్రంథములోను ఆల్ కొరాన్ అను గ్రంథములోను వ్రాయబడిన పుక్కిటి పురాణములనైనా నమ్మగలుగుదును గాని, ఈ విశ్వ కార్యముల యందు ఏ జ్ఞానమును కనపడుట లేదని, ఈ విశ్వదేహము మనస్సు లేక యున్నదని, జ్ఞానము యుడగు విశ్వనియంత యొకడు లేనిది విశ్వమునందలి సమస్త కార్యములు జరుగుచున్నవని మాత్రము విశ్వ జాలను’ అని బేకన్ మహాశయుడు చెప్పిన మాటలు ప్రశంసనీయము. ‘పరమేశ్వరుడు కలడని, ద్వారా ఋజువు చేయబూనుకొను వారు, చూచుటకు లాంతరును వెలిగించు వారి వం’ అని కార్లైల్ మహాత్ముడు చెప్పిన మాట శ్యము. ‘ఇవాళ మధ్యాహ్నం సూర్యుణ్ణి చూ స్టాంతు వెలిగించండి, లాంతర్లు వెలిగించండి, గాస్ లైట్లు వెలిగించండి. మెరుపు దీపములు వెలిగించండి’ అని ఎవరయినా నిజముగానే అంటే, మనము ఆయనకు మతి ఉందనుకుంటామా. లేదనుకుంటామా?

తర్కశాస్త్రము వలన ఋజువుపడిననే గాని, ఈ బ్రహ్మాండము యొక్క సృష్టి, స్థితి, సంహారములకు, ఒక జ్ఞానరూపమగు మహాశక్తి కారణమని విశ్వసింప జాలని వాని హృదయము విశృతావస్థను పొందినదని, బుద్ధి వెడ దిరిగిపోయినదని, నిశ్చయముగా చెప్పవచ్చును.

కొందరు కొందరు మహానుభావులు ఎట్లు తలచినను, సామాన్యముగా మానవజాతి మట్టుకు భగవంతుని విడిచి ఎన్నడును ఉండజాలదు. అట్లుండుట మానవ ప్రకృతికి విరుద్ధము. ఆయనను విడిచిన యెడల ఈ ప్రపంచము భయానకమగు స్మశాన భూమిగా మారిపోవును. తండ్రివంక గాని, తల్లివంక గాని బంధువు లెవ్వరు లేనివానిని జనులు దౌర్భాగ్యుడందురు. వాడును తన స్థితిని తలచుకొన్నప్పు డెల్లను బెంగపెట్టుకొనుచుండును. అట్టి స్థితిలో, ఇహలోక పరలోకములు రెండింటియందును రక్షకుడు లేడనుకొను నాస్తికునికి. తన నిజస్థితి తలంచుకొన్నప్పుడు కడుపు తరుగుకొని పోదా? కాని, దయాసముద్రుడగు పరమేశ్వరుడు పరమ నాస్తికులను సహితము తన ప్రేమాపాశముచే బంధించి తన వయిపునకు లాగుకొనుచున్నాడు. మనము ఆయనను విడిచిపెట్టినను, ఆయన మనలను విడువడు. ఆయన ధన్యుడు. ఆయన బిడ్డలగు మనము ను ధన్యులము.

(ధర్మజిజ్ఞాస—బ్రాహ్మధర్మ పత్రికా.

---

# మాతృభాష—మతగ్రంథములు.

—:౦:—

II.

యథార్థమున పరమార్థ బోధకమైన యీ యీ గ్రంథము సమస్త హిందువుల హస్తముల నలంకరింపవలసియుండెను. ఇప్పుడిట్టి దుర్గతి తటస్థించినను వేదమునకు మొట్టమొదట నిట్టి స్థితియే లేదు. వేదములు పుట్టిన కాలములందు జనులలో సంస్కృతభాషయే వాడుక భాషయై యుండెను. ఎవ్వరు పఠించినను వానిని గ్రహించగల్గియే యుండిరి. కాని కాలము గడచిన కొలది భాష మార్పు చెందసాగెను. వాడుక భాషకును గ్రాంధిక భాషకు విశేష వ్యత్యాసము లేనంతవఱకు గ్రంథముల భావముల తెలిసికొనుట దుష్కరము గాదు. కాని దీర్ఘ కాలము గడచునప్పటికి జనబాహుళ్యముచే నుపయోగింపబడు భాషకును పూర్వపు వేదభాషకును వ్యత్యాస మేర్పడెను. పసితనమున చూచిన వానిని గడ్డము మీసములు వచ్చిన మధ్య వయస్సునందు మనము గుర్తింప వీలు లేనట్లు భాషలు గూడ కాలక్రమమున పోలిక పట్టుటకు వీలు లేనంతగా మాఱిపోవును. మాటలయొక్క అర్థమునందు, వాక్యముల యొక్క కూర్పునందే గాక అక్షరముల తీరునందు గూడ మార్పు కలుగును. ఇట్లే గీర్వాణభాషయు మాఱిపోయెను. దాని ననుసరించి అనేక దేశభాషలు గూడ నేర్పడెను. ఇవ్విధమున జనులు మాటాడు భాష వేఱ్వేఱయ్యెను. వేదభాష మరియొక విధముగా నుండెను. ఇట్టి తరుణమునందు ఏమి చేయవలసియుండెను? వేదములు గూడ ఆయా భాషలలోనికి మార్పు చెందవలసియుండెను. కాని పూర్వాచార పరాయణులు భావమునకంటె భాషకు అనుచితమైన ప్రాముఖ్యత నిచ్చి అన్యభాషలలోనికి శ్రుతులను మార్చ సమ్మతింపరైరి. ఇట్లు చేయుటచే ఎవ్వరికో కొందఱికి తక్క అన్యులకు తద్భాష అర్థము కాదయ్యెను. మతాభిమానముచే అభాష నేర్చినవారు మతోపదేష్టలై ప్రజలకు మత విధుల బోధింపసాగిరి. ఇవ్విధమున మతోపదేష్టలు ఒక తెగగాను తదితర ప్రజలు వేరొక తెగగాను నేర్పడిరి. ఈ తెగవారికి సయితము వేదపఠనము సుకరము గాకపోవుటచే విశేష ప్రయాసకు లోనై వేదాభ్యాసము చేసెడు శాఖ యొకటి యేర్పడియెను. లౌకిక వ్యాపారముల ఒత్తుడువలన వీరికి గూడ నక్కార్యము సాధ్యము గాక పోవుటచే వేదాది మత గ్రంథముల పఠించువారే పూర్తి తగ్గిపోయిరి. మన వేదచరిత్ర యిట్లుండ క్రైస్తవుల బైబిలుచరిత్ర యెట్లున్నది? ఈ బైబిలు గ్రంథము మొదట హీబ్రూ భాషయందు రచింపబడెను. యూదుల యొక్క భాష కాలక్రమమున మార్పు చెందగా హీబ్రూ భాష నుండి అప్పటి దేశభాషలోనికి మార్పు చెందెను. యూదులు కొందఱు గ్రీసు దేశములో ప్రవేశింప బైబిలు ఆదేశస్థుల భాషలోని పరివర్తనము చేయబడెను. ఇవ్విధమున క్రైస్తవమతము ఏ దేశ ప్రవేశించిన ఆదేశ భాషలోనికి బైబిలు గూడ మాఱుచునే ను. ఆంగ్లము, జర్మను, స్పానిషు మొదలైన ఐరోపీయ [illegible]కే గాక ప్రాగ్దేశము లందలి సంస్కృతము, బంగాళీ, గుజరాతీ, మరాటీ, తెనుగు, అరవము మున్నగు నానా దేశభాషలలోనికి అయ్యది ప్రవేశించియున్నది. భాషాంతరీకరింపబడినను బైబిలు యొక్క శ్రేష్ఠత్వమునకు హాని కలుగలేదు. బైబిలు గ్రంథమున పేర్కొనబడిన మహాప్రవక్తల వాగ్గాంభీర్యమునకు గాని, జీససు యొక్క ఉపదేశ మాధుర్యమునకు గాని, సెంట్ పాల్ మున్నగు సాధు పుంగవుల వాక్యమనోజ్ఞతకు గాని యెట్టి లోపమును సంభవింపలేదు. మీదు మిక్కిలి దేశభాషలలో ప్రవేశించిన తరువాత క్రైస్తవమతము అధికమైన ప్రచారము గాంచినది. ఎంత గూఢముగా నున్న విలువ అంత హెచ్చుగా నుండునని మూర్ఖ విశ్వాసము వారికి లేదు.

హిందూ ధర్మము వికసింపవలెనన్న తద్ధర్మమును బోధించు సద్గ్రంథముల మూసిపెట్టుట వలన ప్రయోజనము లేదు. అట్లు మూసి యుంచుట వలన ఇప్పటికే విశేషమైన చేటు కలిగినది. ఏవో కొన్ని ఆచారముల జూపి యివి మాకు కావలసినవని చెప్పి మాత్రలు గట్టి పంచిపెట్టిన లాభము లేదు. కండ్లు మూసికొని చేతిలో పెట్టిన మాత్రల గుటుక్కున మ్రింగెడు కాలము దాటిపోయినది. ప్రజలలో వివేకము హెచ్చినది. యథార్థమైన ధర్మజ్ఞానము కొఱకు జనులు నిరీక్షించుచున్నారు. దేశభాషలలో హిందూ ధర్మగ్రంథముల ప్రచురించుట వలన గలిగెడు ప్రయోజనమును గుర్తెంచి నూరు సంవత్సరముల క్రిందటనే రామమోహనుడు కొన్ని ఉపనిషత్తులను బంగాళీ, ఇంగ్లీషు భాషలలోనికి మార్చి మార్గదర్శకుడయ్యెను. కాని ఆ మహాత్ముని మార్గము ననుసరించు యింకను విశేషముగా కార్యము జరుగలేదు. చూడుడు, మన ఆంధ్ర భాషలో వేదములు గాని, ధర్మశాస్త్రములు గాని లభించునేమో. శ్రుతులయందలి మంత్ర బ్రాహ్మణ భాగముల మాట అటుండను వేదనామమున బరగు ముత్యాల పేటలో ముఖ్యములై ప్రకాశించు ఉపనిషత్తులయినను, వానిలో మిక్కిలి ప్రధానములుగా నెంచబడు దశోపనిషత్తులయినను సర్వజనులకును లభ్యములగు చున్నవా? సకలోపనిషత్సారమగు భగవద్గీతయైనను సుబోధశైలిలో వ్రాయబడి స్వల్పధరకు సకల జనులకును లభించుచున్నదా? సనాతన ధర్మమండల సభలని, వర్ణాశ్రమ ధర్మసభలని, నియోగి మహాజన సభలని, శైవ మహాసభలని, పూర్వాచారపరుల సభ లనేకములు జరుగుచున్నవి. ఎవ్వరికైనను ఈసంగతి పట్టినదా? ఎంతవఱకు జనులను ఆచార దాస్యులనుగా జేయవలెనను ఆలోచనయే గాని వివేకవంతులను జేయవలెనను ఆలోచన కానరాదు. ఉపనిషత్తుల కేమి, బ్రహ్మసూత్రముల కేమి, భగవద్గీత కేమి శంకరాది మహానుభావులు తమ తమ మతానుసారము అర్థము చెప్పి వ్యాఖ్యానముల వ్రాసియున్నారు. సర్వజనోపయోగమునకై ప్రచురించు ప్రతులందు ఏ మత పక్షపాతమును చూపరాదు. అంతియే అప్రస్తుతమైన అవతారవాదమునకు చోటియ్యగూడదు. శ్రీ డను చోట శ్రీకృష్ణ భగవానుడనియు, "నేను" అను భగవంతుడనైన "నేను" అనియు వ్రాయరాదు. ఇష్టమున వ్యాఖ్యానము చేసికొనుటకు చదువరులకె విడువవలెను. సంస్కృత శ్లోకములు గూడ నుండవలసిన ఆవశ్యకత

ఆంగ్లభాష భారతీయులను ఆంగ్ల విద్యాధికులనియు తదితరులనియు రెండు తెగలుగా విభజించినట్లు సంస్కృతభాష హిందూ ప్రపంచమును చిరకాలమునుండి రెండు భాగములుగా చీలదీసి మితిలేని హానికి కారణభూతమైనది. వేదరహస్యముల దెలిసికొనుటకు ద్విజేతరులు తగరను దురభిప్రాయమును ఇకనైనను వదలి సకల జనులకును హిందూ ధర్మోత్కృష్టత తేటతెల్లమగునట్లు కృషి చేయవలెను.

పా. న.

---

# కమ్మ సంఘమున తృతీయ వితంతూద్వాహము.

—:○:—

స్వరాజ్యవారమున కడపటి దినమగు జూన్ 30 వ తేదీని రాజమహేంద్రవరమున వీరభద్రపురమందు ఆకుల బంగారయ్యగారి యింటివద్ద, రామచంద్రపురం తాలూకా యండగండి గ్రామ కాపురస్థులగు చోడే అచ్యుతరామయ్య గారికిని, నూజివీడు తాలూకా గోగులంపాడు గ్రామ కాపురస్థులగు పాతూరి వెంకట్రామయ్యగారి కుమార్తె యగు వెంకటసుబ్బమ్మ గారికిని వివాహము జరిగినది. ఇది కమ్మ సంఘమున జరిగిన మూడవ బాలవితంతూద్వాహము.

వివాహము హిందూ ధర్మానుసారముగ చేబ్రోలు చంద్రశేఖరరావు గారిచే జరిగింపబడెను. చేటపర్రు వాసులగు కలగర రామస్వామి గారు సతీసమేతులై విచ్చేసి కన్యాదానము సంగిరి. ఈ వివాహమునకు కమ్మ సంఘస్థులగు మాగంటి శేషయ్య, గారపాటి ఆంజనేయ చౌదరి, కానుమిల్లి వెంకట్రామయ్య చౌదరి, మూల్పూరి వెంకట్రాయలు, కాసీ, రంగయ్య, గుత్తా వెంకయ్య, సోమబ్రహ్మం, కట్నేని వెంకటాద్రి, గారపాటి రామస్వామి, జాస్తి నాగినీడు, నర్రా సుబ్బయ్య గార్లును యింకను మరికొందరును విచ్చేసిరి. రాజమహేంద్రవరమునుండి గోపిశెట్టి నారాయణస్వామి నాయుడు గారు, వారి కుమారులు, నాళం పట్టాభిరామారావు, కందుల వీరరాఘవస్వామి నాయుడు, డాక్టరు గురుమూర్తి, మాగి రెడ్డి వెంకటరత్నం నాయుడు, దత్తు అప్పలస్వామి నాయుడు గార్లును మరి కొందరును, పిఠాపురమునుండి కొత్త సూర్యనారాయణ, అంబటి రాజారావు గార్లును మరి కొందరును, విశాఖపట్టణమునుండి మరి కొందరు మిత్రులును విచ్చేసిరి. వివాహమునకు హిందూ మతమునకు జెందిన సకల వర్ణములవారే గాక కొందరు మహమ్మదీయ మిత్రులు గూడ వచ్చిరి.

వివాహకాలమందు పెండ్లి కొమరుడు స్వరాజ్యనిధికై రూ ౧౦౦-౦-౦ ను, పురోహితుడగు చంద్రశేఖరరావు గారు తమ కట్నమగు రూ ౧౬-౦-౦ ను, ఇచ్చిరి. వివాహమునకై వచ్చిన బంధుమిత్రులు రూ ౯౫-౦-౦ ఇచ్చిరి.

సాంఘిక రాజకీయ సంస్కరణములు ఏకగర్భజనితములై నొండొంటి నెడబాయక, నొకదాని కొకటి దోహదమై యున్నగాని దేశమునకు ఔన్నత్యము గలుగదో యనునట్లీ వివాహము స్వరాజ్య వారపు యంత్య దినమున జరిగి, వివిధ వర్ణములవారిని రావించి స్వరాజ్య సంపాదనకై కొంత పైకమును సమకూర్చినది.

మెడ్రాసు. చిబ్రోలు కనకదుర్గ ప్రసాదరావు.

---

# సమాచారము.

—:○○:—

మహాత్మ గాంధి గారు, దౌర్జన్యము కూడదని, రాట్నములు వాడుడని, కోర్టులను బహిష్కరింపుడని, దేశభాష యొకటి దేశమున కంతకు సమానభాష చేయుడని, నుస్తువస్తువులను విసర్జింపుడని చెప్పు సలహాలు మాత్రము మంచివనియు అవి దేశస్థులనుసరించుట వలన మేలె కలుగునని యు పట్టిఫెటిబరో వారు ప్రకటించిరి. కాని మిగిలిన సలహాలయందు వారు గాంధిగారితో నేకీభవింపజాలకున్నారు.

౧ వ జూలై తేదికి తిలకు స్వరాజ్యనిధికి ఒక కోటి అయిదులక్షల రూప్యములు వసూలయినవి. ఇంకను సొమ్ము వసూలు చేయుటకు ప్రయత్నములు జరగుచున్నవి. ప్రతి రాజధాని తనవంతు చెల్లింపవలెనని మహాత్మ గాంధిగారు చెప్పుచున్నారు.

నాగపురమునందలి మద్యపాననిషేధ బోధకుడు చోల్కారు గారిపై తీసికొనిరాబడిన యభియోగము చిట్టచివరకు కొట్టివేయబడెను.

మద్యమును నిషేధించుటకును, ప్రజలలో మద్యపానము లేకుండ జేయుటకును వైద్యమునకు తప్ప నెవరును పురసభలలో దేశీయ విదేశీయ మద్యములను విక్రయింప గూడదని నాగపూరు మునిసిపాలిటి వారు తీర్మానించిరి.

స్కూలు ఫైనలు పరీక్షకు పోవు విద్యార్థులకు ౧౮ సం॥ల వయస్సు ఉండవలెనను నిర్బంధము తొలగింపబడెను. కాని ఆవయస్సునకు లోబడినవారు హెడ్మాష్టరు గారి సిఫారసు, మెడికల్ సర్టిఫికేటు సంపాదించుకొనవలెను.

ఆంగ్ల యువరాజుగారు నవంబరు మాసములో మన దేశమునకు వత్తురట. బొంబాయిలో వారి స్వాగతమునకై ప్రయత్నములు జరగుచున్నవి.

---

## రాజమహేంద్రవర హితకారిణి సమాజము.

ఈ సమాజముయొక్క వార్షిక సాధారణ సభ శ్రీ విరేశలింగ ఆస్తికోన్నత పాఠశాలాభవనమున ఈనెల ౧౦ వ తేది సాయంకాలము 3 గంటలకు జరుగును. ఆలోచింపబడు విషయములు:—(౧) ౧౯౧౯ సం॥ జూలై మొదలు ౧౯౨౦ సం॥ డిశంబరు వరకు లెక్కలు (accounts) అంగీకరించుట. (౨) కార్యదర్శి నివేదికను ఆమోదించుట. (3) ఆసమయమున తేబడు ఇతర విషయములు.

రెబ్బాప్రగడ పాపయ్య,
కార్యదర్శి.

సత్యమేవ జయతే

ధర్మసాధని

శనివారము, జూలై ౯, ౧౯౨౧.

# సర్వమత సామరస్యము.

——:o:o:o:——

ఇటీవల బందరులో జాతీయోపాధ్యాయుల సమావేశము జరిగెననియు, అందు జాతీయ శిక్షణాక్రమము నిర్ణయించుచు కొన్ని తీర్మానములు చేయబడెననియు, ఆంధ్రలోకమునకు తెలిసిన విషయమె. ప్రకృతము వానిలోని పదియవ తీర్మానమందలి విశేషమును గమనింప పాఠకులను గోరుచున్నాము. ఆ తీర్మానమును, ఆ తీర్మానము ఆమోదింపబడుటకు ముందు జరగిన చర్చయు, గూర్చి 'ఉపాధ్యాయుడొకని' ప్రకటించిన వృత్తాంతము ఈ క్రింద పొందుపరచుచున్నాము.

"ప్రతి జాతీయ విద్యాలయములోను శ్రీరామ పట్టాభిషేకము, జాతీయజెండా, రాటము, మగ్గము ఈ నాల్గును తప్పక నెలకొల్పవలయునని చిల్లరిగె శ్రీనివాసరావుగారిచే ప్రస్తావింప బడెను.

దీనిమీద చాల చర్చజరిగినది. శ్రీరామ పట్టాభిషేకముయొక్క పటముయొక్క భావమును శ్రీనివాసరావుగారు నివేదించిరి. శ్రీరాముడు భారతజాతి యొక్క హృదయరాజ్యమున నెటుల పట్టభద్రుండైనాడో సెలవిచ్చిరి. ఆంధ్రులయొక్క సాంప్రదాయ సిద్ధముగ వచ్చిన రామకృష్ణాది యవతారముల యెడల భక్తిని బాలుర హృదయసీమలయం దెటుల నెలకొల్పవలసి యున్నదో పట్టాభి సీతారామయ్యగారు ఇతరులను జెప్పిరి. కొందరు దానికి సమ్మతించినను మహమ్మదీయులకు క్రైస్తవులకు కూడ అవసరమైన జాతీయ విద్యాలయములందు రామకృష్ణాద్యవతారముల నెట్లు ప్రధానములు చేయగలమని యుగ్గడించిరి. అందుకు జవాబుగా కొందరు హిందువులు హిందువులుగానె జాతీయ వికాసమును పొందవలెననియు మహమ్మదీయులయొక్క ఆధ్యాత్మిక వికాసమునకు అడ్డురాకుండ తమ జాతీయవికాసమును హిందువులు పొందవలెననియు ఉపన్యసించిరి. కొందరు మహమ్మదీయ మతమును క్రైస్తవమతమును భారతవర్ష జాతీయ ధర్మముల పై వికాసము నొందిన సర్వమత సమన్వయమునకు హిందూ దేశములో నవకాశ ముండుననియు పల్కిరి. కబీరుదాసు హరిదాసు మొదలగు భక్తులు మహమ్మదీయు లైనను హిందూ ధర్మానుసారముగ మోక్షము నొంది మత సమన్వయమునకు ప్రయత్నము చేసిరని వాదించిరి. కొందరు దేశభక్తియే గాని దైవభక్తి తమకు లేదని వాదించిరి.

చివరకు ఈ క్రింది తీర్మానమును ఏకగ్రీవముగ నామోదింపబడెను.

జాతీయ విద్యాలయములందు దేశభక్తి దైవభక్తి సమన్వయ మగునటులను ఆంధ్రవ్యక్తి వికాసమునకు అనుగుణ్య మగునటులను సర్వమత సామరస్య మగునటులను విద్యార్థుల యొక్క జీవితమును భజన మొదలుకొని ఆటలవరకును, పోషించి నడిపించ వలెను."

ఈ పై విషయములు జాతీయ వాదులలో మతమునుగూర్చి యున్న భేదాభిప్రాయములను స్పష్టముగ వెల్లడించుచున్నవి. ఇప్పుడు దొరతనము వారి యధీనమున నున్న విద్యాలయములందు మతవిద్య కొరవడి యున్నదనియు, ఆ లోపము జాతీయ విద్యాలయములలో నివర్తింపబడ వలసిన ముఖ్య విషయములలో నొకటి యనియు జాతీయవాదులలో దాదాపు అందరు చెప్పు మాట. దేశభక్తియె గాని దైవభక్తి జాతీయోద్యమమునం దనావశ్యక మనియు, దైవభక్తి కొరకు అందు నేవిధమగు నేర్పాటు చేయజన దనియు వాదించు జాతీయవాదులు కొలదిమంది గలరు. వీరిలో కొందరు నాస్తికులై యుండి యీ వాదము సలుపుచున్నను, పలువురు దేశములో ప్రబలియున్న మతభేదములు, తన్మూలమున జనించు కలహములు తలంచుకొని భయపడి మతమును ఉద్యమములోనికి రానిచ్చుట కంటె భిన్నవ్యక్తులకె తమ గృహములయం దభ్యసించుటకు విడిచి వారియందు మత సహనము విస్తరింప జేసిన చాలునని యభిప్రాయ పడుచున్నారు.

నాస్తికుల వాదము మేము విచారింపగలచు కొనలేదు. ఈ సంచికలో మొదటి పుటయందు మానవుని సహజ ప్రకృతిని గూర్చి ప్రకటింపబడిన విషయముల వలన నాస్తికులు స్వాభావిక మానవస్థితి గోర్పోయిరని బోధపడ గలదు. వారిమాట నాధారము చేసికొని జన బాహుళ్యమున కెట్టి యేర్పాటు చేయుటకు వలను పడదు. మత భేదములను జూచి భయపడు వారి భయమునకు కారణము లేక పోలేదు. మతము పేరెత్తిన, వివాదములు, విరోధములు పొడసూపుట మనము చూచుచునే యున్నారము. దేశీయులలో నైకమత్యము వ్యాపింప వలెనన్న, మతవిచారణ యుద్యమములోనికి రానియ్యకుండుటె యుచితమని ముందుగ తోచుట వాస్తవము. కాని జనులు మతమును విడువజాలరు. మత భేదములందు సహజముగ వైరము పెంచు గుణమె యున్నయెడల, తదవలంబకులు ప్రత్యేకముగ నెట్లున్నను ఉద్యమమునందు మాత్రము సహనముతో, సఖ్యముతో కలసి పాటుపడుదు రనుకొనుట భ్రమ. కాన మతమును ఉద్యమమునందు చొరనియ్యకుండినంత మాత్రమున కలుగగల లాభమేదో మాకు కాన్పించుట లేదు. మతము వ్యక్తిగా నుండుటచే ఉద్యమములోనికిని నేదో రూపమున వచ్చితీరును. మత సమస్య నెదుర్కొనకుండ తప్పించుకొనుటకు నెవ్విధమునను వీలులేదు. బందరులో జాతీయోపాధ్యాయులు తుదకు నేకగ్రీవముగ గావించిన తీర్మానము బ్రాహ్మసమాజికులు మొదటినుండియు చాటుచుండిన సర్వమత సామరస్య సిద్ధాంతము ననుసరించి యున్నది. భిన్నమతములందు సామరస్యము గలదుగాని వైరుధ్య మెంతమాత్రము లేదని చూపుట మూలముననె మత జీవనము విపులమగుటకు, ఐకమత్యము ప్రబలుటకు వీలగును. జాతీయ విద్యాలయములందు సర్వమత సామరస్యమునకు ప్రయత్నము జరుగుట దేశమునకు మిక్కిలి శ్రేయోదాయక మనుటకు సందేహము లేదు.

---

ఆంధ్రపరిశోధక మహామండలి—పిఠాపురము:—

ఈ మండలి చతుర్థ వార్షికచర్య మా కార్యస్థానమున కంపబడినది. మండలి స్థాపకులు శ్రీ చెలికాని లచ్చారావుగారే నాని కిప్పటికిని సమస్త వ్యయభారము వహించుచున్నట్లు తెలియుచున్నది. ఆ సంవత్సరము శ్రీరంగ మహాత్మ్యము, రంగనాథ రామాయణము, సారంగధర చరిత్రము, శతక సంపుటము వారి స్వంత వ్యయముతోనె అచ్చు వేయబడినవి. ఈ తీరున అముద్రిత గ్రంథములు కొన్ని ప్రతి వత్సరము ప్రకటింప బడుటకు తోడ్పడుచున్న శ్రీ లచ్చారావుగారు ఆంధ్రుల కృతజ్ఞతకు పాత్రులు. ౧౩ మంది ఈ సంవత్సరమున తాళపత్ర గ్రంథముల నొసంగి మండలికి తోడ్పడిరి. మండలికి సత్యవోలు రాధామాధవ రావుగారు ప్రస్తుత కార్యదర్శి.

---

## ఆర్త రక్షణము.

——:-:o:-:——

[శ్రీ ఉమర్ అలీషా కవిగారు.]

చతుస్సముద్ర ముద్రిత ధరాచక్ర మేకచక్రముగా నవక్ర పరాక్రమమున శంతను డను రాజు పరిపాలించుచు ధర్మము నాలుగు పాదముల నడిపించుచుండెను.

ఒకనా డాత డొక బందీని వధ్యభూమికి గొనివచ్చి చంపివేయుటకు తలారుల కాజ్ఞ నిచ్చెను.

ఆసన్న మరణు డగు నాబందీ తన్ను జంప నుద్దేశించిన రాజు నవలోకించి దుర్భాషల నాడ నారంభించెను.

తే॥ గీ॥ బ్రతుకునకు నీళ్లు విడిచిన వాడు జీవ
మును తెగించినవాడు; దుర్జనుడు నైన
వాడు నోటికివచ్చిన వాని నెల్ల
నాడు దుర్భాష లెన్నిటి నైన నాడు.

చం॥ వెనుకకు వాటిపోవుటకు వీలు ల
భించక యున్న వాడు వై
రి నితరవారిచే నయిన ద్రుంచు నిరాశను జెం
దె నేనియున్
మనమున తోచ నట్లనక మానడ
సభ్యుడు నైన; పిల్లి కు
క్కను నెదురించు పట్టుబడు కాలము
వచ్చిన విక్రమించుచున్.

బందీ యింకను రాజును దిట్టుట మానలేదు. రాజవి యన్నియు చెవులార వినుచుండెను కాని విననట్లు మాత్ర మతడు నటింపుచు నద్దనున్న మంత్రులలో నొకని నుద్దేశించి "వాడేమనుచున్నాడు?" అని యడిగెను.

ఆ మంత్రి చాల మంచివాడును బుణ్యబుద్ధిగల యోగ్యుడు. కావున చేతులుమోడ్చి ప్రభూ! వాడు.

తే॥ గీ॥ ప్రజల లోపల నెందరో పాపపుణ్య
ముల నొనర్తురు వారి తప్పులను గాంచి
యాగ్రహింపక రక్షించు నట్టివారె
ప్రజల పాలిటి ప్రభులని పలుకు నతడు.

అని చెప్పెను.

రాజు అట్లనా! అని విచారించి వెంటనే బందీని వధించుట మాని నేనీతని క్షమించి విడిచితినని పంపివేసెను.

ఇది గాంచి దుర్బుద్ధియగు రెండవమంత్రి రాజు మోఁలికు బోయి అవనత వదనుఁడై రాజా! ఈ బందీ విడువదగిన వాఁడు గాఁడు. వాఁడు మిమ్మును దుషించుచు తెగనాడు చున్నను అబద్ధమాడని రాజ సన్నిధిని ఈ మంత్రి ప్రత్యక్షముగా అనృతమునకు వెనుదీయక మిమ్మేమో బంది కాపాడు మను చున్నాఁడని బోఁకి విడిపించినాఁడు. ఇది కేవలము నింద్యమైన కార్యము. అని విన్నవించెను.

రాజది యంతయు విని వానిమాటల కసహ్యపడి,

నీవు చెప్పిన నిజమున కంటె యీమంత్రి చెప్పిన అసత్యమే నాకు మిగుల సమ్మతముగా నున్నది. ఏమనగ వాని యసత్య మొకదీనుని ప్రాణమును కాపాడఁ గోరకును నీసత్య మాతని ప్రాణము తీయుకోరకునై యున్నది.

ప్రాణహాని తెచ్చు సత్యమున కంటె ప్రాణరక్షణముచేయు అసత్యమే మేలని నాయుద్దేశము. అని బదులు చెప్పెను. మరియు

తే॥ గీ॥ ఎవఁడు చెప్పిన దెల్ల భూధవుఁడు వినునో
వాఁడు నిరతంబు తేనితో ప్రజల నుండి
కోరియే చెప్పవలయును కూర్మిగలిగి
అట్లుగాకున్న వ్యధల పాలగును జగము.

"నాడ అన వాదము."

---

## మృతులను బ్రతికించుట.


——:o:o:o:——

వృద్ధులను యువకులనుగా జేయు మార్గమును కనఁగొనుట యందు ప్రకృతిశాస్త్రము నేడు విజయము గాంచెనని నిన్న మొన్న విదేశ పత్రికలు వ్రాయుచున్నవి. మృతులైన వారిని తిరిగి జీవింపజేయుటయె ప్రకృతిశాస్త్ర విజయయాత్ర యందలి ముందు మజిలీ. మరియు కేవల గమ్యస్థానము. ఇదియు నొక విధమున జెరగలిగినట్లు డాక్టరు కార్ల్ ఫ్రెస్టర్ వారను నొక బ్రిటిషువైద్యుఁడు కనుఁగొనిన వాటిని బట్టి తేలుచున్నది. బ్రిటిషు వైద్యపత్రిక యందీవిషయమున నాతఁడు చేసిన జయప్రదములైన రెండు ప్రయోగములను గూర్చి వ్రాయుచు హృదయ మొకసారి కొట్టుకొన మానిన వెనుక దానిని తిరిగి కొట్టుకొనునట్లు చేసెడి సాధనమును కనుఁగొంటిమని వాకరుగారు చెప్పుకొనుచున్నారు. తిరిగి కొట్టుకొనునట్లు చేయు సాధనము 'ఎడ్రినాలిన్' అది జంతువుల మూత్రకోశముల నుండి తీయబడిన సారము. అది హృదయము నందలి కండరములకు మిగుల బలకరమగు నుత్తేజకము గా బనిచేయునట. ఈ ఎడ్రినాలినుతో నాతఁడు జయప్రదముగా జేసిన రెండు ప్రయోగములలో నొకటి డాక్టరు ధమము నాలుగు నిముషముల క్రితము మరణించెనని చెప్పిన యొక శిశువు విషయమున, రెండవది చచ్చి పడియున్న ముప్పది సంవత్సరముల స్త్రీ విషయమున. "హృదయము కొట్టుకొన మానెను. నవనవ కరచుకు పోయెను. వెలిగ్రోష్టను మరణమును బ్రకటించుచుండెను. ఎడ్రినేలిన్ సూదుల మూలమున శరీరమున నెక్కింపబడెను. మరికొన్ని నిమిషములలో రోగి లేచి కూర్చుని మాట్లాడ నారంభించెను." డాక్టరు వాకరుగారు ఇతర చికిత్సల వలనను ఆపె జీవింపనచ్చునని యొప్పుకొనుచున్నను మందెక్కించుచు నప్పటికి ముందు ప్రతి చికిత్సావిధానమును వ్యర్థమయ్యెనని చెప్పుచున్నారు. హృదయము కొట్టుకొన మానినది మొదలు పది యెను నిముషములైనను ఎడ్రినేలిన్ పునర్జీవితుల జేయ సమర్థము కానచ్చునని వాకరుగారి యభిప్రాయము కాని పదునైను నిముషములకు వెనుక జీవించుట గడు దుష్కరమట. ఈ చికిత్సాపాలవమునకు గొన్ని యాభాసములు గూడ గలవు ప్రస్నావనము వలనను కాలికవ్యాధుల వలనను గలిగెడు మరణమునకీసిని ప్రయోగించుటలో సందియ మక్కరలేదు. కాని యవయవములు శిథిలములు గాక మంచిస్థితిలో నుండవలెనట. ఈ ప్రయోగములు నీయమాలను క్రియారూపము దాల్చుట కింకను చాల పరిశ్రమ కావలసియున్నది. Aneasthesia Asphyxia Electrocution అతాడందియో దేశము అగు వాని వలన హృదయము మాగిపోయిన వారికీమందు నాఖరు చికిత్స గా వాకరుగారు చెప్పుచున్నారు. ఈ పైకారణములు శరీరమును ఆపబడిన గడియారపు స్థితిలోనికి దెచ్చును గాని శాశ్వతముగా చెరుపవు. ఒకమారు కదిపిన నా గడియార మెట్లు పనిచేయునో అట్లే పై చికిత్సాసాధనమున పై వ్యాధులవలన హృదయ నిరోధము గలిగిన వారు తిరిగి జీవింతురట.

గూ. స.

---

# Wrist Watches.



రిష్టు వాచీ, లేక, చేతికి ధరించు గడియారము. మంచిరకము "సిలెండరు" వాచీ నిక్కెలు

| | | |
|---|---|---|
| వెండిది 12″ సైజు | రు. | 6-8-0 |
| డిటో 10″ సైజు చిన్నది | | 9-0-0 |
| రాత్రులు చీకటిలో కన్పించు "రేడియమ్" చేతిగడియారము | రు. | 7-8-0 |
| డిటో లీవరు గడియారము 10 కెంపులు గలది | ,, | 20-0-0 |
| డిటో 15 కెంపులు కల లీవరు రిష్టు వాచీ | ,, | 25-0-0 |

---

# చలువ జోళ్లు.

—(\$)—

| | | |
|---|---|---|
| నాలుగు అద్దములు గల మబ్బురంగు జోడు | రు. | 6-8-0 |
| డిటో. రెండవ రకము | ,, | 5-0-0 |
| డిటో. క్రోగాఫిల్ అద్దములు. | ,, | 7-0-0 |
| ప్రత్యేకముగా "వల్కనైటు" బిళ్లలును మబ్బురంగు అద్దములును గల "లారెన్సు & మాయో" కంపెనీ వారి "Amulet" | ,, | 7-8-0 |

క్యాటలాగులు పంపబడును.

వలయువారు:—

యం. హెచ్. రావు అండు సన్సు,

కాకినాడ. (అని వ్రాసికోవలెను.)

# కేసరి—సత్పత్రములు.

## లోధ్ర.

గర్భాశయ రోగనివారిణి.

స్త్రీలకు గలుగు ఋతురోగ, బహిష్టకాసంబంధ, అకాల బహిష్టి, మైలజాస్తిగాను, తక్కువగాను పోవుట, పసుపురోగము, సంతానహీనత, రక్తహీనత, మలబద్ధకము, సూతికారోగము, కీళ్లనొప్పులు, అరికాళ్ళ, అరచేతులు మంట మొదలగు స్త్రీసమస్త వ్యాధులను కుదుర్చును. 24. ఔ రు. 5. 12 అవున్సుల బుడ్డీ రు 3-0-0. 6 అవున్సుల బుడ్డి రు 1-10-0.

## అమృత.

రక్తశుద్ధి ద్రావకము.

ఇది రక్తహీనత, మలబద్ధకము, అజీర్ణము, కీళ్ళనొప్పులు, సోమరితనము, మేహవ్రణములు, సుఖసంకటములు, విస్ఫోటక, కడుపుబ్బు మంట మొదలగు వ్యాధులను నివారించి శరీరమునకు కాంతి సుఖములను తేజస్సును యిచ్చును. 24. అవున్సులు రు. 5. 12అవున్సులు బుడ్డి రు 3-0-0. 6 అవున్సుల బుడ్డి రు 1-10-0.

## అర్క.

సర్వజ్వర నివారిణి.

వాత, పిత్త, కఫ, విషము, సన్నిపాతకొండ, మన్యసమస్త జ్వరములు జ్వరబిళ్ళ వివపడిన మహోచ్ఛ్రయముగ కుదుర్చును. 6 అ రు 2-8-0; 3 అ రు 1-8-0; 1 అ 0-8-0.

కేసరికుటీరం, ఆయుర్వేద ఔషధశాల,

ఎగ్మోర్, మదరాసు.

---

# P. SUBBA ROY.

**Ayurvedic Pharmacy,**

*Sri Venkatesa Perumal koil Sannithy,*

TANJORE.

# పి. సుబ్బరాయి.

ఆయుర్వేద ఔషధశాల,

శ్రీవెంకటేశ పెరుమాళ్ళ సన్నిధి, తంజావూరు.

11. జ్వరసంహారి:—బహుకాలముగా తీరని జ్వరములు, చలిజ్వరం, వంతుజ్వరం, వాతజ్వరం, పిత్తజ్వరం. కఫజ్వరం. అస్థిజ్వరం, రొమ్మునొప్పి, నడుమునొప్పి, పక్కనొప్పులు, మోకాళ్ళనొప్పులు, వొళ్ళు తెలుపుపారియుండుట, మైకము, దాహము, రెండు దినములకు నాలుగు దినములకు వచ్చు వంతుజ్వరం మొదలగు సకల జ్వరములను బొత్తిగా మాన్పును. డబ్బి 1 కి. వెల రూపా 1, వి. పి. శెలవు అణాలు 8 ప్రత్యేకము.

12. రోమసంహారి:—ఈచూర్ణము వెంట్రుకలు మొలచియుండెడు తావులలో చామన యెడల ఆశీర్ణములలో వెంట్రుకలు ~~ఊడి~~పోవును. మంటలు మొదలగు బాధలు లేవు. సీసా 1 కి వెల అ. 4. 1 మొ. 6 సీసాలవరకు వి. పి. శెలవు అ 8 ప్రత్యేకము.

13. సుగంధ పండ్లపొడి:—మంచి జీర్ణశక్తియిచ్చును. పండ్లనొప్పి యేకాలమందు రాదు. పండ్లు యెప్పుడున్ను పడదు. సీసా 1 కి అ. 3. 1 కి మొ 5 సీసాలవరకు వి. పి. శెలవు అ 8 ప్ర.

14. స్ఖలితరక్షణి:—బలహీనత, వృష్ణము, మొదలగు కారణములవల్లను, నిద్రలోను, స్వప్నములోను ఎగు స్ఖలనము నిలిపి దేహ సౌఖ్యమును యిచ్చును బుడ్డి 1 కి వెల అణాలు 8, 1 మొ. 6 బుడ్లవరకు వి. పి. శెలవు అ. 8 ప్రత్యేకము.

బొల్లికి మందు.

పైన వ్రాయవలసినది. ఒక వారము వాడిన తప్పక గుణమిచ్చును. మంటయుండదు. మెల్లగా పనిచేయును. అన్ని తత్వములకు సరిపడును. ఒక సీసా ఖరీదు రు 2—0—0. 1 మొదలు 3 సీసాలవరకు వి. పి, చార్జి 8 అణాలు అధికము. మావద్ద దొరకు ఆయుర్వేద ఔషధములయొక్క కేటలాగు కోరువారికి ఉచితముగా పంపబడును.

# అమృతాంజనము.

సుందరమైన 1921 ఉపయోగమైన

## క్రొత్త క్యాలండరు

విక్రియమునకు సిద్ధముగనున్నది.

క్యాలండరు వెల 1 కి 0=4=0　వి. పి. ఖర్చులు సహా 0=6=0

వెంటనె వ్రాసుకొనవలయును.

| లోమర తైలము | పండ్లపొడి | మోహినీ తైలము |
| --- | --- | --- |
| డబ్బి 1 కి, 0=6=0 | డబ్బి 1 కి, 0=2=0 | సీసా 1 కి, 0=12=0 |

## అమృతాంజనము

అన్ని నొప్పులకు దివ్యామృతము.

దగ్గు, శైత్యము, పడిశము, రొమ్ము పడిశము, తలనొప్పి, వాయువు నొప్పులు, పోట్లు, బెణుకులు, బిళ్లలు, మొదలగు నొప్పులకు దివ్యామృతము.

ని డబ్బీతో సహా వెల రూ. 0-10-0.　డజను 1 కి రూ. 6-0-0 పోసు ఖర్చులు వేఱు.

## అమృతాంజనము డిపో,

౧౦౯, ఫ్రిరిరోడ్డు, ఫోర్టు, బొంబాయి, ౬, తంబుశెట్టివీధి, మదార్సు.



శ్రీమాన్ వైద్యరత్న పండిత
డి. గోపాలాచార్లుగారు స్థాపించిన

## ఆయుర్వేదాశ్రమము.

41, ఆచారప్పన్ వీధి. జార్జిటవున్, మదరాసు.

ఇందు, మామూలురీతిగా మందులు విక్రయింపబడును. ప్లేగు, కలరా, ఇన్ఫ్లుయెంజా మున్నగు వ్యాధులకును, తదితర వ్యాధులకును మందులు దొరకును.

వ్యాధివివరములను వ్రాసిన, మందులు నిర్ణయించి పంపబడును.

కోరువారికి క్యాటలాగు ఉచితము.

ఎన్. మాధవమీనన్ (ఆయుర్వేదాచార్య)
తంతి విలాసము　డి. దేశికాచార్యులు,
'పండిట్', మదరాసు.　జాయింటు ప్రొప్రయిటర్లు.



## కేనోపనిషత్తు.

——:§:——

ఆంధ్ర పద్యకావ్యము.

శ్రీ ఆదిపూడి సోమనాథరాయ కవి విరచితము.

ఈ క్రింది విలాసమునకు రు ౦-౧-౬ పోస్టు బిళ్లలు పంపిన, పుస్తకము పోస్టుద్వారా పంపబడును.

"ధర్మసాధని కార్యస్థానము"
కాకినాడ.



**Reg. No. M. 1094.**

**The Dharma Sadhani, Cocanada.**

(Printed and Published by K. Hanumanta Rao. at the Dharma Sadhani Press, Cocanada.)